

"గుండెల మీద కుంపట్లలా ఇంట్లో పెళ్ళి కెదిగిన ఇద్దరు ఆడపిల్లలున్నారు. వాళ్ళకి పెళ్ళిళ్ళు చెయ్యాలన్న ధ్యాసే లేకుండా పోతోందీయనకు. హు! అంతా నా తల రాత" విసుక్కుంటూ వరండాలోని వాలుకుర్చీలో చేరగిలబడి ఏదో రాసుకుంటున్న భర్తనుద్దేశించి అంది గాయత్రి. "ఆ పాడు రాతలు రాస్తూ కూచోకపోతే వెళ్ళి ఆ వెల్లూరు సంబంధం చూడరాదూ! కానీకి కొరగాని ఆ పట్టిరాతలు రాసు కుంటూ పొద్దుపుచ్చితే పెళ్ళి కొడుకులు మనల్ని వెతుక్కుంటూ వస్తారా యేం!?"

"అన్నీ వినబడ్డాయి" అని ఆవిడ యిచ్చిన మంచి నీళ్ళు తాగేసి మళ్ళీ రాతలో పడ్డాడు లంబోదరం.

"అంటే నాది అరణ్య రోదనేనా" అని అడిగింది గాయత్రి.

"మొదటి పాయింటు: నావి కానీకి కొరగాని రాతలని అనడానికి నీకు అర్హత లేదు. నువ్వేం చదివావ్ కనుక?" పకపకా నవ్వేసి ఆవిడని పొమ్మని చెయ్యి వూపేడు లంబోదరం.

'ఆర్ అండ్ బి' ఆఫీసులో గుమాస్తా గిరీ చేస్తూ సంసారాన్ని సాఫీగానే లాక్కొస్తున్న లంబోదరం సాహితీ పిపాసి. తరచుగా కాగితాల్ని నలుపు చేస్తుంటాడు. తన రచనల్ని అప్పుడప్పుడు అచ్చులో చూసుకుంటాడు. అధిక శాతం చెత్త బుట్టకు ఆహుతి అవుతున్నా నిరుత్సాహపడడు. ఉన్న ఇద్దరు కూతుళ్ళు 'లత, కవిత'లకు ఇంటర్ దాకా చెప్పించి వాళ్ళ అభిరుచికి తగ్గట్టు సంగీతం నేర్పించాడు.

మర్నాడు ఉదయం ఆఫీసుకు వెళ్ళిపోతూ అన్నాడు లంబోదరం - "గాయత్రీ! మన స్టోర్ రూం ఎవరికైనా అద్దెకిద్దాం. అందులో వున్న పాత సామాన్లు పెరట్లో రేకుల షెడ్లో సర్దేయండి. గది శుభ్రం చేసి ముగ్గులు పెట్టు. ఆఫీసు నుంచి పెయింటర్ని పంపిస్తాను. అటక మీద వున్న చెక్క బోర్డుకు పెయింటు వేయించి దాని మీద ఈ కాగితంలో వున్నట్టు రాయించు.

కాగితం చదివి వెంటనే విరుచుకు పడింది గాయత్రి. "హు. ఒక్కటంటే ఒక్క పనికొచ్చే ఆలోచన రాదు. ఏం ఖర్మమో!"

"నో కామంట్స్ చెప్పింది చెయ్యి" అనేసి వెళ్ళి పోయాడు లంబోదరం

* * *

"గది కోసమా బాబూ!"

"అవునండి."

"ఎక్కడ పని చేస్తున్నావు?"

హార్బర్‌లోనండి. మొన్ననే చేరాను. అందాకా లాడ్జిలో వుంటున్నాను. బ్రహ్మచారులకే యిస్తామని బోర్డు పెట్టేరు కదా. అందుకని-"

"ఊ కుటుంబాలకైతే చాలదు. ఒక్క గదే. అంచేత అలా రాశాం. పిల్లా జల్లాలేని మొక్కీసు దంపతులైనా సరే; చాలదు. ఆ గది"

"మధ్యాహ్నం వొచ్చి చూశానండి."


"చూడు బాబూ! అడిగానని అనుకోకు; మీ కులం...?"

చెప్పాడతను,

"'సరే. అద్దె సంగతి కూడా మా వాళ్ళు చెప్పే. వుంటారు కదా. నెల అద్దె అడ్వాన్సిచ్చి తాళం వేసు కెళ్ళు"

డబ్బు చేతులు మారింది.


# మీ టూత్‌బ్రష్ మీద తగినన్ని కొసలు ఉన్నాయా?





# రూమ్ టు-లెట్

ఆ అబ్బాయిని అలా వెళ్ళనిచ్చి గాయత్రి అంది. ఏంటో మీకు తోచదు; ఒకరు చెబితే వినరు. ఇంట్లో పెళ్ళి కెదిగిన కూతుళ్ళు. అతగాడేమో బ్రహ్మచారి. ఎట్నుంచేదొచ్చినా అప్రతిష్ట". లంబోదరం ఆ అబ్బాయి ఇచ్చిన యాభై రూపాయిలు ఆమె చేతిలో మడిచి పెట్టి నవ్వేశాడు.

"ఇంటి సంగతి, ఇంట్లో మనుషుల సంగతి మీకు పట్టదు. నేను చెబుతూనే వున్నానా! ఇప్పుడు"

"ఏమైంది?"

"మన లత లేదూ-"

లంబోదరం అటూ యిటూ చూసి "లేదు" అన్నాడు.

"ఏదేలే. ఇకదెక్కడుంది? ఆ అబ్బాయి లేదూ శేషగిరి- మన స్టోర్ రూంలో వుంటాడే అతడితో సినిమాకి వెళ్ళిపోయిందని నా అనుమానం. లత నేమో సాయంకాలం అయిదు గంటలకి టాయిలెట్టయిపోయి "ఆంటీ, నేనెళ్తున్నామా! నా కోసం ఎవరైనా వస్తే మీరా టాకీసు రిజర్వుడు క్లాస్‌కి రమ్మనండి" అని గట్టిగా కేకేశాడు. మన లతేమో అయిదు నిమిషాలు గడవగానే 'అమ్మా అమ్మా, సరోజతో సినిమా కెడతానే' అంటూ వెళ్ళిపోయింది. ఇప్పుడర్థమైందా?"

"నీకు తెలిసింది అంతే. నాకిదంతా ఎప్పుడో తెలుసు" అన్నాడు చల్లగా లంబోదరం.

"అయితే పిల్లని అదుపులో పెట్టడం మాట అటుంచి పల్లెత్తుమాట అనరేం?"

"ఎందుకూ?" అని జేబులోంచి ఒక ఉత్తరం తీసి ఇచ్చేడు లంబోదరం.

"శ్రీ పరిటాల లంబోదరం బావగారికి ఓకుమళ్ళ సుబ్బారాయుడు నమస్కరించి వ్రాయునది. మీరు వ్రాసిన వివరాలు అన్నీ చూసాము. అబ్బాయి వివాహ విషయంలో అక్షింతలు వేయడం మినహా మాకు ఏ విధమైన ప్రమేయం లేదు. అయినప్పటికి మీరు కోరినట్టుగా ఈ నెల పన్నెండవ తేదీ మంగళవారం సాయంకాలం మీ యింటికి వచ్చి మిగిలిన విషయాలు మాట్లాడుతాము. మర్నాడు అనగా సప్తమీ బుధవారం తాంబూలాలు పుచ్చుకుందాము.

ఇట్లు

ఓకుమళ్ళ సుబ్బారాయుడు వ్రాలు.

"అరుగో వారే వచ్చేశారు" అని భార్య చేతిలోని ఉత్తరం లాక్కుని గేటు దాకా ఎదురువెళ్ళాడు లంబోదరం.

* * *

రెండు నెలల తర్వాత ఒక రోజున లంబోదరం ఆఫీసుకు వెళుతూ "గాయత్రీ! ఆ బోర్డు మళ్ళీ గేటు దగ్గర తగిలించు" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ.

"చాల్లెండి నిర్వాకం" అంది గాయత్రి.

"ఏం? 'కవిత'కి మాత్రం పెళ్ళి అవక్కర్లేదా?"

"గొప్ప పన్నాగమే పన్నేరుగాని ఇలాంటి పెళ్ళి కవితకొద్దు. నాలుగు గుమ్మాలు తిరిగి సంబంధం వెతుక్కురండి."

"ఏం అక్కర్లేదు. మన చిన్న నాటి రోజులు గుర్తు తెచ్చుకో. ఆ రోజుల్లో మీ నాన్నగారు కట్టిన బోర్డు ఇంకా నా మెడలో వేళ్ళాడుతూనే వుంది- 'అద్దెకు గది కలదు. బుద్ధిగల బ్రహ్మచారులకు మాత్రమే-!'

"అవ్వ, అవ్వ!" అని నోరు నొక్కుకుని చతికిల పడింది గాయత్రి.

-పాట్నేడి చక్రరావు


సిబాకా*
ఏంగ్యులర్ డీలక్స్





మామూలు టూత్‌బ్రష్‌లో సగటున 38 కుచ్చులు ఉంటాయి. కేవలం సిబాకా ఏంగ్యులర్ డీలక్స్‌లో మాత్రమే ఇంకో 17 ఎక్కువ — అంటే మొత్తం 55 కుచ్చులు ఉంటాయి. అందేత బ్రష్ చేయడం మరింత శక్తివంతంగా జరుగుతుంది, పళ్ళు మరింతగా శుభ్రపడతాయి. హెచ్చు సురక్షత కోసం ప్రతి ఒక్క బ్రిసిల్ గుండ్రటి కొన కలిగివుంటుంది కూడా.

పైగా, కోణాకారంలో వంపు తిరిగిన దీని మరింత పొడవాటి హేండిల్, నోటి లోలోపలి మూలలకు సైతం సులువుగా వెళుతుంది.

సిబాకా ఏంగ్యులర్ డీలక్స్ తెచ్చుకోండి. మరింక మీరు మామూలు టూత్‌బ్రష్‌లు వాడనేవాడరు.

40% హెచ్చుగా బ్రష్ చేసే శక్తి



ULKA-HCG-AD-3-88-TEL